lion tonne expansion project of Visakhapatnam Steel ... square billets which enhances the production capacity of ... Speaking on the occasion, Chairman-cum-Managing ... headed by Daniel & C and appreciated the efforts put

# Gold medal for GVP students

Staff Reporter

- "Despite the recession, India continues to be the favourite destination for off-shore jobs"
- TCS has recruited about 325 students from Gayatri Vidya Parishad College of Engineering

**VISAKHAPATNAM:** Three final-year students from the IT stream of Gayatri Vidya Parishad College of Engineering O. Krishna Madhur, P. Mrudula and P. Sahitya received gold medals for their project from IT major Tata Consultancy Services (TCS), as part of the companies academic-interface programme, here on Monday.

The medals were given away by the Vice-President and Regional Head of TCS-Hyderabad V. Rajanna at the GVPCOE campus in the presence of the Secretary of the college P. Soma Raju. The students received the medals, certificates of merit and cash awards of Rs.6,500 each, for their project titled - 'More memorable and secure graphical pass authentication mechanism'.

GVPCOE is an autonomous college and has a tie-up with TCS for faculty development programme and student training and recruitment.

In the current year, TCS has recruited about 325 students from the college. Giving details on the tie-up, Mr. Rajanna said that the company conducts two faculty development programmes and four student workshops in a year. "Under the faculty development programme we train the teachers on latest technologies. To improve the teaching process, it is important to learn and get acquainted to the latest teaching tools. Under the student development programme, we focus on various aspects such as soft skills, teamwork and other employability skills that are required to suit the software industry," he said.

## Growth of IT

Quoting NASSCOM predictions, the Regional Head of TCS pointed out that the IT industry is expected to grow by 11 to 14 per cent in this fiscal.

"It is estimated that the IT and the ITES sectors will absorb about 2.3 lakh fresh graduates this year. The scope is open to students from engineering, non-engineering and MCA backgrounds," he said.

Despite the recession, India continues to be the favourite destination for off-shore jobs and it is mainly because of the availability of talent, infrastructure and business friendly eco-system, said Mr. Rajanna.

He also pointed out that Andhra Pradesh contributes to the tune of Rs.35,000 crores to the national software export kitty, which is about 15 per cent, and stands in the fourth position in the country as far as software exports are concerned.

Talking about the standard of pass outs and industry requirements, he said, "The students should be strong in their basic subjects and have good communication skills. The focus is on attitude, aptitude and the quality of 'hunger to learn'. North coastal AP contributes to about 15 per cent to the job market in the form of fresh graduates."

## Elective system

Prof. Soma Raju informed *The Hindu* that the college has started an open elective system, keeping in mind the industry requirement. As per the open elective system, a civil engineering student can choose a computer science subject such as data structure as an elective and similarly a CSE student can opt for a civil engineering subject such as green building or architecture as an elective.

## New programme

From this year GVPCOE will be starting a one-and-a-half-year integrated MBA programme along with the regular B. Tech study a one-year PG Diploma in drilling technology.

"The programmes are optional, and the drilling technology is being initiated to meet the demands of the oil and gas sector.

The diploma programme is open only to students from mechanical, civil and electrical streams," said Mr. Soma Raju.

Earlier, a gold medal was also awarded to G. Divya, a final-year student from Andhra University College of Engineering under the 'Best student' category.

Apart from the medal, she also received a certificate and a cash prize of Rs.10,000.

More city, regional reports on pages 3, 4, 5, 6 & 7

The Hindu

# ఐటీకి ఉజ్వల భవిత

మధురవాడ, న్యూస్‌లైన్ :

ఐటీ విద్యార్థులకు ఎన్నో అవకాశాలున్నాయని, రెండు మూడేళ్లలో సుమారు 2.3 లక్షల ఉద్యోగాలు భర్తీ కానున్నాయని ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసు (టీసీఎస్) హైదరాబాద్ రీజియన్ వైస్ ప్రెసిడెంట్ ఎంవి.రాజన్ చెప్పారు.

గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో టీసీఎస్‌కు ఎంపికై అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం అభినందన సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సుమారు 15 శాతం మంది విద్యార్థులు టీసీఎస్‌కు ఎంపికవుతున్నారని తెలిపారు. గాయత్రి విద్యా పరిషత్‌తో తమ సంస్థ ఎకడిమిక్ ఇంటర్‌ఫేస్ ప్రోగ్రామ్ (ఏఐపీ) అవగాహన ఒప్పందం చేసుకుందన్నారు. ఆ సంస్థకు ఎంపికై ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థులు ఒ.కృష్ణ మాధుర్, పి.మృదుల, పి.సాహిత్యలకు బెస్ట్ ప్రాజెక్టు అవార్డును ప్రదానం చేశారు. కళాశాల కార్యదర్శి ఆచార్య




సమావేశంలో మాట్లాడుతున్న టీసీఎస్ వైస్ ప్రెసిడెంట్ రాజన్

85 కేంద్రాల్లో ఇంటర్ సప్లిమె

Sakshi

# మృదుల, సాహిత్యలకు బెస్ట్‌ప్రాజెక్టు అవార్డు



**విశాఖపట్నం,మే14 (కెఎన్ఎన్)** : గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అటానమస్ విద్యార్థులు పి.మృదుల, పి.సాహిత్య బెస్ట్ ప్రాజెక్ట్ అవార్డు కైవసం చేసుకున్నారు. టిసిఎస్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు వి.రాజన్న ఈ అవార్డులును అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ఎస్‌వివిఎస్ గాంధీ, కార్యదర్శి పి.సోమరాజు, ప్రొఫెసర్ పి.వెంకటరావు విద్యార్థుల్నను అభినందించారు.

Andhra Prabha

### ఐ.టి. రంగంలో....

# ఏటా 2.30 లక్షల ఉద్యోగావకాశాలు

## ఐ.టి.ఎస్.ఎ.పి. అధ్యక్షుడు వి.రాజన్న

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఐ.టి.రంగంలో ఉద్యోగావకాశాలు అపారంగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ఐ.టి., ఐ.టి.ఇ.ఎస్. పరిశ్రమల సంఘం(ఇట్సాపి) అధ్యక్షుడు, టీసీఎస్ రీజనల్ విభాగాధిపతి వి.రాజన్న పేర్కొన్నారు. విశాఖ శివారు గాయత్రి ఇంజినీరింగ్ కళాశాల అకడమిక్ కౌన్సిల్ మెంబర్‌గా ఉన్న ఆయన సోమవారం కళాశాలలో జరిగిన కౌన్సిల్ వార్షిక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాస్కామ్ అంచనాల ప్రకారం ఐ.టి.రంగం ఏటా 11 నుంచి 14 శాతం వరకు అభివృద్ధి చెందుతోందని.. 2.30 లక్షల వరకు ఉద్యోగావకాశాలు ప్రతి సంవత్సరం అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. దీన్ని అందిపుచ్చుకోవడానికి అవసరమైన నైపుణ్యాలపై విద్యార్థులు అవగాహన పెంచుకుని వాటిని సముపార్జించుకోవాలని సూచించారు. ఒక్క టి.సి.ఎస్. సంస్థే గత సంవత్సరం 5,500 మంది ఉద్యోగులను నియమించుకుందని... వీటిలో కనీసం 15శాతం వరకు ఉత్తరాంధ్ర నుంచి ఉంటున్నారని తెలిపారు. టి.సి.ఎస్. అక్రిడిడేటెడ్ కళాశాలగా ఉన్న గాయత్రి ఇంజినీరింగ్ కళాశాల నుంచి 550 మందిని టి.సి.ఎస్. ఉద్యోగాలకు ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో భాగంగా 'బెస్ట్ ప్రాజెక్ట్ అవార్డు' ఒ.కృష్ణమాధుర్, సాహిత్య, వి.మృదులల బృందం సొంతం చేసుకుందని తెలిపారు. బృందం తరఫున మృదులకు అవార్డును రాజన్న అందజేశారు. 'బెస్ట్ స్టూడెంట్ అవార్డు'ను ఎ.యు. ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన జి.దివ్యకు అందజేశారు. కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల కార్యదర్శి సోమరాజు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

Eenadu

# ఐటీకి ఉజ్వల భవిష్యత్తు

## టీసీఎస్ రీజనల్ హెడ్ వి.రాజన్న

## గాయత్రీ విద్యార్థులకు బంగారు పతకాలు




మృదులకు ప్రోత్సాహకం అందిస్తున్న రాజన్న. చిత్రంలో కళాశాల కార్యదర్శి సోమరాజు ఉన్నారు

మధురవాడ/విశాఖపట్నం, మే 14 (ఆన్‌లైన్): ఇంజనీరింగ్ విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) రీజనల్ హెడ్ అండ్ ప్రాజెక్ట్స్ వైస్ ప్రెసిడెంట్ వి.రాజన్న పేర్కొన్నారు. ప్రాజెక్టుల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సోమవారం ఆయన పతకాలు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటీ రంగానికి రానున్న రోజుల్లో ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, ప్రాజెక్టుల రూపకల్పనకు ఆంధ్రప్రదేశ్‌లో 40 ఇంజనీరింగ్ కళాశాలలతో టీసీఎస్ ఒప్పందం కుదుర్చుకుందన్నారు. 2010-11 విద్యా సంవత్సరానికి సంబంధించి గాయత్రీ విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఓ.కృష్ణమాధుర్, పి.మృదుల, పి.సాహిత్యలకు ఉత్తమ ప్రాజెక్టుల విభాగంలో బంగారు పతకాలు, నగదు ప్రోత్సాహలను రాజన్న అందించారు. అకడమిక్ ఇంటర్ ఫేజ్ ప్రోగ్రామ్ (ఏఐపీ)లో భాగంగా విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. 'మోర్ మెమోరియల్ అండ్ సెక్యూర్ గ్రాఫికల్ పాస్‌వర్డ్ అథంటికేషన్ మెకానిజమ్' అనే ప్రాజెక్టును ఈ ముగ్గురు విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేశారని రాజన్న వివరించారు. కళాశాల కార్యదర్శి పి.సోమరాజు మాట్లాడుతూ ఈ ఏడాది టీసీఎస్ కంపెనీకి గాయత్రికి చెందిన 325 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులతో పాటు, కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ, టీసీఎస్ క్యాంపస్ హెడ్ శ్వేతాదేశాయ్, ప్లేస్‌మెంట్ చైర్మన్ పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.


Andhra Jyothi

# గాయిత్రి విద్యాపరిషత్ విద్యార్థులకు టిసిఎస్ అవార్డు



పిఎంపాలెం, మే 14, ప్రభాతవార్త

2010-11 విద్యా సంవత్సరానికిగాను గాయిత్రి విద్యాపరిషత్ బిటెక్ విద్యార్థులకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ఉపాధ్యక్షులు, ప్రాంతీయ అధికారి వి.రాజన్న బెస్ట్ ప్రాజెక్ట్ అవార్డును సోమవారం అందజేశారు. మధురవాడ గాయిత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఈ అవార్డు ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయిత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాల తమ సంస్థ ఏర్పాటు చేసుకున్న పరస్పర అవగాహన ఒప్పందంలో భాగంగా ప్రతి ఏడాది ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నామన్నారు. తమ పరిధిలో 40 ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయని వాటిలో వివిధ విభాగాలకు చెందిన ఉత్తమ విద్యార్థులకు తమ సంస్థలో 8 వారాలు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రాజెక్టుల ద్వారా వారి ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పిస్తున్నామన్నారు. 2010-11 సంవత్సరానికిగాను అధిక విశ్వసనీయత, రక్షణ, సంజ్ఞ స్వయంచాలక యంత్రీకరణ విధానాన్ని ఉత్తమంగా ప్రదర్శించనందుకుగాను ఓ.కృష్ణమాధుర్, వ.మృదుల, పి.సాహిత్యలకు బెస్ట్ ప్రాజెక్ట్ అవార్డులను అందజేశామన్నారు. అదేవిధంగా ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ విద్యార్థిని జి.దివ్యకు ఆ విశ్వ కళాశాల ఉత్తమ విద్యార్థిని బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులకు మరింత చైతన్యవంతులను చేసి వారి ప్రతిభ పాటవాలను అత్యుత్తమంగా ప్రదర్శించే అవకాశాలను కల్పించేందుకు ఈ శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. దీనివలన కళాశాలలో నేర్చుకున్న విజ్ఞానాన్ని తమ ఆలోచనలతో జోడించి ప్రయోగాత్మకంగా పరిశీలించి, వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా గాయిత్రి విద్యాపరిషత్ కార్యదర్శి సోమరాజు మాట్లాడుతూ నూతనంగా వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, విద్య బోధనలలో వినియోగించుకునే విధానాలను పరిశీలిస్తూ, వాటిని ఆచార్యుల స్థాయిలో శిక్షణను టి.సి.ఎస్.ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెనింగ్ ప్లేస్‌మెంట్ ఛైర్మన్ పి.వెంకటరావు, కళాశాల ప్రిన్సిపల్ ఎస్.ఎస్.వి.వి.ఎస్.జె.గాంధీ తదితరులు పాల్గొన్నారు.



Vaartha